జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, ఫిబ్రవరి 10, 2026 పేజీలు: 7

## చివరి రోజున కాంగ్రెస్ భారీ ర్యాలీ



# ముగిసిన ప్రచారం

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):**
మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన ప్రచార ఘట్టం ముగిసింది. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి మైకులు మూగబోయాయి.. ఇన్నాళ్లు ప్రచార హోరుతో దద్దరిల్లిన వీధులన్నీ ఒక్కసారి సైలెంట్ అయ్యాయి. నిన్నమొన్నటి వరకు కిక్కిరిసి సందడిగా ఉన్న అభ్యర్థుల ఇళ్లు, పార్టీ, ప్రచార కార్యాలయాలు కొంతమంది కార్యకర్తలకే పరిమితమయ్యాయి. సెల్‌ఫోన్లు, టీవీల్లో వచ్చిన ఓటు వేయాలంటూ వచ్చిన మాడ్ మెస్సేజీలు, వాయిస్ కాల్స్ నిలిచి పోయాయి. వారంరోజులుగా ప్రచారాలతో విసిగి పోయిన ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఆఖరి రోజు చివరి సమయం వరకు ప్రజాబలం చూపించేందుకు పోటాపోటీగా ర్యాలీలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, వివిధ సంఘాల సమావేశాలు, ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించిన అభ్యర్థులంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

- మిగతా 2లో..






## మున్సిపల్ ఎన్నికల్లో అధికారులు
# బాధ్యతతో పనిచేయాలి
### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
మున్సిపల్ ఎన్నికల్లో అధికారులు బాధ్యతతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు,తహసీల్దారులు,రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రానికి సిబ్బంది సకాలంలో చేరుకొని రిపోర్టింగ్ చేసేలా ఆర్వోలు కృషి చేయాలన్నారు.ఆయా వార్డులకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల

- మిగతా 2లో..



## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును
# పారదర్శకంగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



# ముగిసిన ప్రచారం

సమావేశాలు, విందులు

ఎన్నికలకు 24 గంటల సమయం మాత్రమే మిగిలి ఉండడంతో రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ సమయాన్ని వినియోగించుకొని ఓటర్లను ఆకట్టుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికే సంఘాలు, సమావేశాలను ఏర్పాటు చేసి విందులు, భోజనాలు ఏర్పాటు చేశారు. వారికి ఎంతో కొంత ముట్టజెప్పి గెలిచిన తర్వాత అది చేస్తాం... ఇది చేస్తామంటూ హామీలు గుప్పించారు. ఇప్పుడు అభ్యర్థులు నేరుగా ఓటర్లను కలిసి ఓటు వేయించుకునేందుకు ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. మద్యం, డబ్బులు పంపిణీ చేసేందుకు ఆ పార్టీ వస్తుందని, వాటిని తీసుకొని తమకు ఓటు వేయాలని అంటున్నారు. ఓవైపు ప్రత్యర్థి అభ్యర్థులు పంపిణీ చేయకుండా, మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా వారు మాత్రమే పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు.

'పంపిణీ' ప్రారంభం

ఆదివారం సాయంత్రం నుంచే 'పంపిణీ' కార్యక్రమానికి కార్యాచరణను అమలులోకి తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎన్నికల కమిషన్ పకడ్బందీగా నిఘా ఏర్పాట్లు చేసి ఓటర్లను ప్రలోభ పెట్టకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసిన వెంటనే ఆయా రంగాలకు చెందిన నిఘా అధికారులు క్షేత్రస్థాయిలో అభ్యర్థులు, వారి అనునాయులు, పార్టీ కార్యాలయాలు ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టి కాపు కాస్తున్నారు. అయితే ఇప్పటికే ఓటర్లకు ఆ పార్టీ 500 ఇస్తుందని, ఈ పార్టీ ఓటుకు వేయి నుంచి రెండు వేలు ఇస్తుందని, కొన్ని చోట్ల ఓటుకు ఐదు వేల వరకు ఇస్తున్నట్లు గ్యాసిప్స్ రావడంతో వాటిపైనే ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంతోపాటు ప్రతి అభ్యర్థి ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం హోరెత్తింది. ఇక ప్రచారం ముగియడంతో ప్రలోభాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎవరెవరెరు ఎలాంటి ఎత్తుగడలు వేస్తారో, ఓటరు దేవుడు ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాలి.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) : ఫిబ్రవరి 13వ తేదీన నిర్వహించబోయే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఫిబ్రవరి 11 వ తేదీన మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలలో ఎన్నికల ఓటింగ్ పూర్తయిన అనంతరం, ఫిబ్రవరి 13 వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలక దశ అని, అందుకు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, ఓట్ల లెక్కింపు విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల తో పాటు, రిటర్నింగ్ అధికారుల పాత్ర కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు . నామినేషన్ దశ నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపును సజావుగా, న్యాయంగా, విశ్వసనీయంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సిబ్బందికి సరైన మార్గదర్శకం చేయాలని అన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, రిటర్నింగ్ అధికారులు నిష్పక్షపాతంగా అత్యంత జాగ్రత్తతో ఎన్నికల విధివిధానాలను పాటిస్తూ, పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఒక వేళ రీకౌంటింగ్‌కు సంబంధించి ఏవైనా అభ్యర్థనలు వస్తే వాటిని రాతపూర్వకంగా స్వీకరించాలని తెలిపారు. రీకౌంటింగ్‌ను ఆమోదించాలా, తిరస్కరించాలా అనే తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారి విచక్షణ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రాలలో రిటర్నింగ్ అధికారికి తప్ప ఇతరులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని సూచించారు.

కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిస్పక్షపాతంగా చేస్తున్న విధాన్ని వారికి చూపించాలని అన్నారు. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తవగానే కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపు అనంతరం అభ్యర్థుల ఎన్నికల ఫలితాలను, జిల్లా ఎన్నికల అధికారుల అనుమతితోనే ప్రకటించాలని సూచించారు. ఒక వేళ పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాన ఓట్లు వస్తె వారికి డ్రా ద్వారా ఫలితాలను నిర్ణయించాలని సూచించారు.

ఈ సందర్భంగా సాధారణ

లిఎన్నిక పరిశీలకురాలు కాత్యాయని దేవి మాట్లాడుతూ, ఒక వేళ రికౌంటింగ్ సంబంధించిన విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళిలో సూచించిన మార్గదర్శకాలను పాటించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అంతకు ముందు, మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లలకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు, వారి విధులు, బాధ్యతలపై వివరంగా అవగాహన కల్పించారు. లెక్కింపు సమయంలో చేయవలసిన పనులను మాక్ శిక్షణ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి చూపించారు. లెక్కింపు సమయంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాలని, అనంతరం బ్యాలెట్ బాక్సులలోని ఓట్లను లెక్కించాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, పి ఓ డైరీ, పేపర్ సీల్ అకౌంట్, విసిట్ షీట్ ను ఓట్ల లెక్కింపు సమయంలో తప్పని సరిగా పరిశీలించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఆర్.డి.ఓ నవీన్,స్పెషల్ డిప్యూట్ కలెక్టర్ రామిరెడ్డి, ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, డి ఇ ఓ ప్రవీణ్ కుమార్, సి యం ఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్, నాగరాజ్, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికారులు

# బాధ్యతతో పనిచేయాలి

వారీగా బ్యాలెట్ పేపర్స్,ఎలక్ట్రోరల్ ఓటర్ జాబితా,ఇతర సామాగ్రి సక్రమంగా పంపిణీ జరిగేలా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు.మొత్తం ఎన్నికల ప్రక్రియకు 25 శాతం అదనపు సిబ్బందిని రిజర్వులో ఉంచినందున మాన్ పవర్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు తీసుకొచ్చిన తర్వాత వాటిని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేసే వరకు రిటర్నింగ్ అధికారులు బాధ్యతతో పని చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో అలసత్వం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ఎన్నికల నోడల్ అధికారులు శ్రీనివాసరావు,రమేష్ బాబు,తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగండి



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9

క్రీడల్లో గెలుపోటములు సహజం, క్రీడాకారులందరూ మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే క్రీడల్లో రాణించగలుగుతాని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి సీఎం క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడి క్రీడలకు శ్రీకారం చుట్టారు. స్వయంగా మైదానంలోకి దిగి వాలీబాల్ ఆడటం ద్వారా క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. కలెక్టర్ ఆటలో పాల్గొనడాన్ని చూసి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,........ జిల్లా స్థాయిలో క్రీడల్లో మంచి ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభతో రాణించి నాగర్‌కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి క్రీడాకారుడు అంకితభావంతో కృషి చేసి రాష్ట్ర స్థాయి సీఎం కప్ నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకుని పోటీల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సమానంగా ప్రావీణ్యం సాధించాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను అలవాటు చేస్తాయని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఇప్పటికే ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతూ జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తూ గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం కప్‌లో భాగంగా గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పోటీలను ఘనంగా నిర్వహించామని, ఆ దశల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో ఇప్పుడు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించగలుగుతున్నామని తెలిపారు. తదుపరి దశలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థి క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.అనంతరం నాగర్‌కర్నూల్, అచ్చంపేట జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోటీలను జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. అనంతరం వాలీబాల్ పోటీలను కూడా ప్రారంభించి, వాలీబాల్ క్రీడాకారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్వయంగా మైదానంలోకి దిగి వాలీబాల్ ఆడారు.

ఈ జిల్లా స్థాయి సీఎం క్రీడా పోటీల్లో వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సామ రమేష్, సుభాషిని, నరేందర్, నిరంజన్ యాదవ్, వెంకటయ్య జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంతకుముందే మోసపోయారు మళ్ళీ మోసపోవద్దు

## -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి బాటలు వేయండి





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 09:**
పైపాడు గ్రామములో కాంగ్రెసు పార్టీ ప్రచారం జోరుగాఅలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఎన్నికలు జరుగుతున్న వేళ సోమవారం ఉదయం వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పైపాడు గ్రామం నందు ఒకటి,రెండవ వార్డుల అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యేఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ..గత ఎన్నికల్లో పైపాడు ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎంతగానో ఆశీర్వదించారని నాకు మెజారిటీ ఇచ్చిన గ్రామాలలో ఒకటి అని కనుకనే ఈ ప్రాంతానికి 30కి పైగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించానని తెలిపారు.వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశామని వడ్డేపల్లి పట్టణంలోని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సంపత్ కుమార్ అన్నారు. వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని నాకు కుడి భుజం లాంటివారు అని అతనిని గెలిపించి వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని పైపాడు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు ఆర్డిఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి, వడ్డపల్లి మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,జగన్ గౌడ్,వాల్మీకి శ్రీను,విశ్వనాథరెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అబద్ధానికి అభివృద్ధికి మధ్యన జరుగుతున్న యుద్ధం

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**కొల్లాపూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న 19 వార్డుల అభ్యర్థులను టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 19 వార్డులలో ఉన్న కార్యకర్తలు గులాబీ దళపతిలో కలిసి ఆర్డిఓ ఆఫీస్ కార్యాలయము నుండి గులాబీ దళపతి మాజీ ఎమ్మెల్యే బీరం వర్ధావర్ధన్ రెడ్డి అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారం భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.19 వార్డులలో నిలబెట్టిన టిఆర్ఎస్ పార్టీ దళపతి ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహ వరకు భారీ ఎత్తున టిఆర్ఎస్ పార్టీ జండాలతో డీజేల తో ర్యాలీగా బయలుదేరిన దృశ్యం. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్నది కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గుండు సున్నా కొల్లాపూర్ ఎన్టీఆర్ చివరస్త సెంటర్లో బహిరంగ ర్యాలీ ప్రదర్శన భాగంలో మాట్లాడారు. 30 సంవత్సరాలలో మంత్రి కొల్లాపూర్ పట్టణానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వము అమలు చేసిన పథకాలకే శంకుస్థాపనలు కొబ్బరికాయలు కొట్టుకుంటూ గ్రామాలలో ప్రచారం మంత్రి. మళ్లీ మున్సిపల్ ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడుగుతున్నారని మంత్రిపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ప్రజా పాలన ప్రభుత్వ వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలు అవుతున్న నాటి నుండి నేటి వరకు 6 గ్యారెంటీలు అమలు చేయలేదని పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ చివరస్త లో బహిరంగ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వం పై మాట్లాడారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు ఇవ్వలేదు అదేవిధంగా మహిళలకు స్కూటీలు వృద్ధాప్య పెన్షన్లు 2000 రూపాయలు ఉన్నదానిని 4 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు కాలేదు కళ్యాణ లక్ష్మి కింద ఆడపడుచులకు లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు గుండు సున్నా. రైతులు పంట పొలాలలో చల్లుకునే యూరియా బస్తాలోను ఈ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు సక్రమంగా అందుబాటులో అందించడం లేదని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.మళ్లీ ఇంకో కొత్త నాటకం సైకిల్ యాత్ర అని ప్రజలకు లేనిపోని కళ్ళు బొల్లు మాటలు చెప్పి ప్రజల ఓట్లు మభ్య పెట్టడానికే చేస్తున్న ప్రయత్నమని మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు ప్రజలారా మీరు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అన్ని గమనించాలి మీకు ఎప్పుడు సరైన అవకాశం వచ్చింది మీ ఓటును అబద్ధానికి అభివృద్ధికి మధ్యలో జరుగుతున్న ఈ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి మీరే బుద్ధి చెప్పాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాట్లాడారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో,సుర్వ ఆదర్శ్ గౌడు

**చిన్నంబావి, ఫిబ్రవరి 9(ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ చివరలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుర్వ ఆదర్శ్ గౌడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, రానున్న ఎండాకాలంలో ఒక్క మొక్క కూడా ఎండిపోకూడదని స్పష్టం చేశారు. మొక్కలు ఎండిపోయినట్లయితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.గ్రామంలోని కూలీలు అందరూ వంద రోజుల పనిదినాలను పూర్తిగా వినియోగించుకోవాలని, అలాగే పనిస్థలాల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, ఏపీఓ ధనుంజయ రాజు, సీనియర్ మేటి అంజమ్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ పార్టీ జెండాలతో పెద్ద ఎత్తున ర్యాలీ...

### రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 19 వార్డులలో మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ప్రజలుగ్ కార్యకర్తలు కలిసి ఆర్డిఓ కార్యాలయము నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీగా నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీ. 19 వార్డుల అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి కార్యకర్తలు అభిమానులతో కలిసి రాష్ట్రమంత్రి ఎక్సైజ్ పర్యటక టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్డీవో ఆఫీస్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ జండాలతో పెద్ద ఎత్తున డీజేల తో ర్యాలీగా బయలుదేరిన మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మంత్రి జూపల్లి కృష్ణారావు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల మూడు నెలలకాల పరిమితిలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి కొల్లాపూర్ సెంటర్లో బహిరంగ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 19 వార్డుల అభ్యర్థులు గెలిచిన తక్షణమే కొల్లాపూర్ అభివృద్ధి రూప రేఖలు మారుస్తానని మంత్రి జూపల్లి ప్రజలకు వివరించారు. వ్యవసాయ పొలాలకు ఉచిత కరెంటు అందించిన ఘనత మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉన్నదని ప్రచారం భాగంగా వార్డులలో ప్రజల కు వివరించారు. మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న వార్డులలో మొదటి కాలనీ మురికినీటి కాలువలు వారసుత్వాలు ఆలయ టెంపుల్ అభివృద్ధి విద్య వైద్య అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.

## జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించండి

జడ్చర్ల : జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రతను మరింత బలోపేతం చేయడంతోపాటు, జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించాలని జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం నాయకులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ప్రింట్ జర్నలిస్టుకు ల్యాప్‌టాప్, కెమెరా, వీడియో జర్నలిస్టులకు ల్యాప్‌టాప్‌తో పాటు వీడియో కెమెరాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని వారు డిమాండ్ చేశారు.
అలాగే అక్రిడేషన్ కార్డును ఆధారంగా చేసుకొని అన్ని టోల్ గేట్లలో ఫ్రీ టోల్ సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ--ప్రైవేట్ అన్ని ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు సమాజానికి సమాచార వారధిగా పనిచేస్తున్న నేపథ్యంలో వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని నేతలు విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నుంచి వచ్చే జర్నలిస్టులకు ప్రత్యేకంగా రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించి, పూర్తి స్థాయి సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి మీడియా అకాడమీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.డి. సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, సంయుక్త కార్యదర్శి మల్లేష్, సీనియర్ పాత్రికేయులు, ఈసీ మెంబర్ తాంబూలం శ్రీనివాస్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# గులాబీ జెండానే గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో ఎగిరేది

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 09:**
మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఈరోజుకు ముగియడంతో మీడియా సమావేశంలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్,మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా. ఆంజనేయ గౌడ్ గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా. ఆంజనేయ గౌడ్,బాసు హనుమంతు నాయుడు, బీఎస్.కేశవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..గద్వాల మున్సిపల్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతో గద్వాల నియోజకవర్గ ప్రజలు అందించిన విజయంతోనే ఎమ్మెల్యేగా కృష్ణమోహన్ రెడ్డి అయ్యారని గుర్తు చేశారు.కానీ,బీఫామ్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించిన బిఆర్ఎస్ పార్టీనీ నమ్మకద్రోహం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో గద్వాల జిల్లా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచామని,రైతు భరోసా,24గంటల మంచినీరు ,పార్కుల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులు ఇచ్చారని గుర్తు చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గద్వాల ప్రాంతానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.మాయమాటలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రెండేళ్లలో సాధించింది ఏమి లేదని కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే మున్సిపల్ ఎన్నికల విజయం నాంది కావాలని పిలుపు ఇచ్చారు.పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గద్వాల టౌన్ మరింత



అభివృద్ధి చెందుతుంది ఈ నెల 11వ తేదీన బుధవారం రోజు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 37వార్డులలో అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి,కోటేష్,సూర్య గౌడ్, అంగడిబసవరాజ్,రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,చక్రిధర్ రెడ్డి,ఎస్.రాము నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,రాజు నాయుడు,లక్ష్మారెడ్డి,శ్రీకాంత్,రజిని బాబు, శ్రీనివాసులు,మహేందర్, వీరేష్ మరియు వివిధ వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీకి మద్దతు తెలిపిన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు





**-వేలాదిగా హాజరైన పట్టణ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 09:**
కాంగ్రెస్ శ్రేణులతో నిండిపోయిన వడ్డేపల్లి శాంతినగర్ పైపాడు రోడ్లు.శాంతి నగర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ అనంతరం సంపత్ మాట్లాడుతూ..అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కి ఓటు వేయండిఅరాచకం కావాలి అంటే బి.ఆర్.ఎస్ పార్టీ కి ఓటు వేయండి.పది సంవత్సరాలు అధికారంలో ఉండి అరాచకాలు జరిగితే ఇప్పుడు వచ్చిన ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ వచ్చింది అభివృద్ధి చేసుకుందాం అందరం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే మన బ్రతుకులు ఆగమైపోతాయి 11వ తేదీ మీ గుండెలపై చేయి వేసుకొని ఒక్కసారి ఆలోచించు మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం, మీ గ్రామ అభివృద్ధి కోసం, మీ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి బంగారు మయంగా జరుగుతుందని హామీ ఇచ్చారు.సంపత్ కుమార్ అభివృద్ధి విషయంలో మన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఏది అడిగిన కాదని అనరు మన ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.ఈ ర్యాలీకి అన్ని వార్డుల నుంచి అభ్యర్థుల మద్దతుదారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ ర్యాలీ తో వడ్డేపల్లి మున్సిపాల్టీని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది అనేది తీరిపోయింది.తెలంగాణ రాష్ట్రంలో గత మున్సిపల్ ఎన్నికల్లో గెలిసిన 3 మున్సిపాలిటీల్లో ఒకటి న్వడ్డేపల్లి అని
కనుక వడ్డేపల్లి ప్రజలు అంటే కాంగ్రెస్ పార్టీ అని అన్నార.వడ్డేపల్లి మున్సిపాలిటీ లో ప్రజల అభివృద్ధి కోసం ఎంతకైనా వెళ్తా అని ముఖ్యమంత్రి నీ అడిగి మరిన్ని నిధులు తీసుకువస్తాం అని అన్నారు.కులం పేరున మతం పేరున మద్యం బాటిళ్లు డబ్బులను పంచి గెలవాలని బి.ఆర్.ఎస్ ఉ బిజెపి పార్టీలు చూస్తున్నాయని వారికి మీ ఓటు తో బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఅలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ వడ్డేపల్లి మున్సిపాలిటీ లో పోటీ చేస్తున్న అభ్యర్థులు జోగులాంబ దేవాలయ మాజీ టెంపుల్ చైర్మెన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటి వైఎస్ చైర్మెన్ పచ్చర్ల కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు నాగరాజు, వడ్డేపల్లి మండల అద్యక్షులు రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కృష్ణ మండల వర్కింగ్ జర్నలిస్టుల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**ఫిబ్రవరి 9/2026/ప్రజా జ్యోతి**
కృష్ణ మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు గురు ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక క్షిరాలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మండల వర్కింగ్ జర్నలిస్టులు నిర్వహించిన సమావేశంలో మండల ప్రెస్స్ క్లబ్ అధ్యక్షులుగా బి దేవేంద్రప్ప, ప్రధాన కార్యదర్శి టి రమేష్, ఉపాధ్యక్షులు సురేష్, సజ్జన్ సురేష్, కోశాధికారి నాగేంద్ర, కార్యదర్శిగా చెన్నయ్య గౌడ్ మిగిత సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో వివిధ పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులను అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని, జర్నలిస్టుల సమస్యలపై మరియు ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేశీదుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు. నూతన కమిటీని పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



**చిన్నంబావి,ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి,మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శివ స్వాముల ఇరుముడుల కార్యక్రమం అత్యశీత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు, గత 41 రోజులుగా కఠినమైన శివ స్వాముల దీక్షలో ఉన్న మాలధారులు, సోమవారం ఇరుముడులు కట్టుకుని శ్రీశైలం మల్లన్న సన్నిధికి పాదయాత్ర తో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాలదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి బాల్ రెడ్డి,మాట్లాడుతూ 41 రోజు శివ దీక్ష అనేది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని,అది మనిషిని సన్మార్గం వైపు నడిపించే ఒక క్రతువు అని కొనియాడారు ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రసంగంలోని కఠినమైన దీక్ష నియమాలు మనిషిని దురాలవాట్లకు దూరం చేస్తాయి భక్తి మార్గంలో నడవడం బాగుపడతాయని. మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. మాలధారులు కేవలం దీక్ష సమయంలోనే కాకుండా యాత్ర ముగించుకుని వచ్చిన తర్వాత కూడా అదే క్రమశిక్షణను భక్తిని కొనసాగించాలని. కోరారు. సమాజంలో అందరి ప్రేమాభిమానాలు పొందాలని గ్రామస్తులు సూచించారు ఈ కార్యక్రమంలో స్వాములు పెద్ద సంఖ్యలో మాలధారలు. గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు ఆలయ శివ స్వాముల నామస్మరణతో మారుమోగాయి.

# స్వతంత్ర అభ్యర్థి.. ఉల్లం గోండ్ల రాజు ప్రచారం లో ముందంజ

- ఉంగరం గుర్తుకు ఓటేసి ఒక్కసారి కౌన్సిలర్ గా అవకాశం కల్పించండి
- 21వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూలు జిల్లా మున్సిపల్ పార్టీ పరిధిలోని 21వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉల్లం గొండ్ల రాజు తనదైన శైలిలో అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుగా వార్డు సభ్యులతో కలిసి వినూత్నంగా సోమవారం రోజు ప్రచారం నిర్వహించారు. స్వతంత్ర అభ్యర్థి అయిన రాజుకి కాలనీవాసులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ప్రచారంలో పాల్గొని మద్దతుగా నిలిచారు. కాగా రోజు రోజుకి అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాలు తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఉల్లం గోండ్ల రాజు మాట్లాడుతూ కాలనీవాసులు తమ అమూల్యమైన ఓటును వేసి, నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కాలనీవాసులకు కౌన్సిలర్ అభ్యర్థి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో ప్రధాన సమస్యలైన నీటి ఎద్దుడిని తీరుస్తానని పేర్కొన్నారు. కాలనీలో మౌలిక వసతులైన సిసి రోడ్లు డ్రైనేజీలు కరెంట్ పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కాలనీవాసులు ఒక్క మారు ఆకాశం వస్తే కౌన్సిలర్ గా కాకుండా మీ సేవకునిగా నిరంతరాయంగా శ్రమిస్తూ కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. కాలనీలోని మేధావి వర్గం యువకులు తమ ఓటును ఉంగరం గుర్తుకు వేసి అత్యధికంగా గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్య వైద్యం దవఖానాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గతంలో నేను ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని ఆయన వ్యాఖ్యానించారు. నిరుపేదలైన చెంచు ఆదివాసులకు మా ట్రస్టు ద్వారా దుప్పట్లు అనేక రూపాలలో సేవా కార్యక్రమం రూపంలో అందజేయడం జరిగిందన్నారు. గతంలో ఆలయాల ముందు ఆర్చీలు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సేవ చేసే గుణం తనది అని 21 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి ఉల్లం గొండ్ల రాజు పేర్కొన్నారు. ప్రచారంలో కాలనీవాసులు యువకులు సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# 6వ డివిజన్‌లో కమలం జోరు

**- గెలుపు దిశగా దూసుకుపోతున్న మిట్టమిది బాలరాజ్**
**- ఇంటింటి ప్రచారంతో బీజేపీ అభ్యర్థికి పెరుగుతున్న ప్రజా మద్దతు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 6వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి మిట్టమిది బాలరాజ్ గెలుపు దిశగా దృఢంగా అడుగులు వేస్తున్నారు. కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ప్రచారం సందర్భంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని బాలరాజ్ హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం పారదర్శకంగా పనిచేసే నాయకత్వం అవసరమని పేర్కొన్నారు.బీజేపీకి ఈసారి ప్రజలు అవకాశమివ్వాలని కోరుతూ యువత, మహిళలు, వృద్ధులతో కలిసి ప్రచారం చేపడుతున్నారు. కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తుండగా



కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటూ ఉత్సాహాన్ని నింపుతున్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటానని, 6వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని బాలరాజ్ స్పష్టం చేశారు. స్థానికంగా పెరుగుతున్న మద్దతుతో ఈసారి గెలుపు ఖాయమనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

# 2వ డివిజన్‌లో రసవత్తర పోరు

**- గులాబీ జెండా దూసుకుపోతోంది!**
**- బీఆర్ఎస్ అభ్యర్థి శాంతి భూషణ్ గౌడ్‌కు పెరుగుతున్న ప్రజా మద్దతు - ప్రత్యర్థుల్లో ఆందోళన**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేళ 2వ డివిజన్ రాజకీయాలు రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతున్నాయి. ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోటీ కొనసాగుతున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాంతి భూషణ్ గౌడ్ ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు. డివిజన్ అంతటా గులాబీ జెండాలతో ఊపందుకున్న ప్రచారం ఆకట్టుకుంటోంది.

ఇంటింటి ప్రచారం చేపట్టిన శాంతి భూషణ్ గౌడ్ కాలనీలు, బస్తీలు, వీధుల గుండా తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుస్తున్నారు. స్థానిక సమస్యలను ఓపికగా విని తక్షణ పరిష్కార హామీలు ఇస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేస్తున్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ "పని చేసిన వారికే ఓటు" అనే నినాదంతో ప్రచారం సాగుతోంది. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేరువైన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేది గులాబీ



పార్టీయేనని నాయకులు చెబుతున్నారు.ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారు. ప్రతి కాలనీలో గులాబీ జెండాలు ఎగురుతుండటంతో డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యర్థి పార్టీలకు చెమటలు పట్టిస్తున్న శాంతి భూషణ్ గౌడ్ విజయం ఖాయమనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. 2వ డివిజన్‌లో గులాబీ సునామీ సృష్టించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తూ అభివృద్ధి కోసం ఓటు వేయాలనే నినాదంతో ముందుకు సాగుతున్నారు.

# 30వ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి ఊపు

**- అఫ్రీన్ బేగం గెలుపు కోసం జహంగీర్ విస్తృత ప్రచారం**
**- కాంగ్రెస్ వైఫల్యాలపై విమర్శలు**
**- శ్రీనివాస్ గౌడ్ హయాంలో అభివృద్ధిని గుర్తుచేసిన నాయకులు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 30వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అఫ్రీన్ బేగం తరపున ప్రచారం జోరందుకుంది. ఆమె భర్త జహంగీర్ ఆధ్వర్యంలో దశరథం, నరేందర్ గౌడ్ కాలనీ, జమ్ములమ్మ నగర్, బండమీదపల్లి, హబీబ్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను నేరుగా కలిశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జహంగీర్ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈసారి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హయాంలో డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల విస్తరణ వంటి కార్యక్రమాలతో ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. అదే అభివృద్ధి ధోరణిని కొనసాగించాలంటే అఫ్రీన్ బేగంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని, 30వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలిపారు.



## సైలెంట్ పీరియడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:కోస్గి సీఐ సైదులు



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి09:**
మద్దూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రేణివట్ల గ్రామాన్ని కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్‌లు సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతల పరిస్థితి, ఎన్నికల నిబంధనల అమలుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసినందున ప్రస్తుతం సైలెంట్ పీరియడ్ అమలులో ఉందని తెలిపారు.ఈ సమయంలో ఎలాంటి ప్రచారం, సభలు,ర్యాలీలు,గోడలపై రాతలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలందరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## ఎఫ్ఎల్ఎస్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి.

**కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు**



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
మండల పరిధిలోని ఎంపీపీస్ నాగర్లబండ తండా, ఎంపీపీస్ వల్లభాపూర్ మరియు ఎంపీపీస్ వల్లభాపూర్ తండా పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఈ నెల చివరలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పఠశాలలలో 3వ తరగతి విద్యార్తులకు నిర్వాహించబోయే ఎఫ్ ఎల్ ఎస్ (ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ) పరీక్ష కి విద్యార్థులను సన్నదం చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు అదేవిధంగా విద్యార్తులకు నిర్వాహించిన ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్-1 ఒ మాక్ టెస్ట్-2 పరీక్షల పత్రాలు పరిశీలించారు.విద్యార్థుల యొక్క రోజువారి హాజరు పట్టీలు పరిశీలించారు. ప్రతి విద్యార్థి రోజు పఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు క్రుషి చేయలని అన్నారు మధ్యహాన భోజనం పరిశిలించి విద్యార్తులకు మెనూ ప్రాకారం భోజనం అందించాలని సుచించారు. ఈ కార్యక్రమము లో ఆయా పఠశాలల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, రవి, అంజి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 21వ డివిజన్‌లో కమలం జోరు

**-బీజేపీ అభ్యర్థికి పెరుగుతున్న ప్రజా ఆదరణ**
**- ఇంటింటి ప్రచారంతో ఓటర్ల మన్ననలు**
**- అభివృద్ధి, పారదర్శక పాలన హామీ**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 21వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్ ప్రచారం ఊపందుకుంది. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుస్తుండగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. కమలం గుర్తుతో సాగుతున్న ర్యాలీలు, పాదయాత్రలు చివరి రోజు డివిజన్‌లో ఎన్నికల వేడి మరింత పెంచుతున్నాయి.ప్రచారం సందర్భంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారు. ప్రజలతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తామని పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్, కాంగ్రెస్, పార్టీల పాలనలో డివిజన్ అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శిస్తూ ఈసారి మార్పు కోసం బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని మద్దతు తెలుపుతున్నారు.ప్రజల సమస్యలే తన అజెండా అని స్పష్టం చేసిన బీజేపీ అభ్యర్థి సంతోష్ 21వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పెరుగుతున్న మద్దతుతో కమలం గెలుపు దిశగా దూసుకుపోతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# “కులమతాలకు కాదు... అభివృద్ధికే ఓటు”





**- 7వ డివిజన్‌లో చివరి రోజు బీఆర్ఎస్ అభ్యర్థి పటేల్ సంగీత ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
“కులమతాలు వద్దు... అభివృద్ధి ముద్దు” అనే నినాదంతో 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటేల్ సంగీత చివరి రోజు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. డివిజన్ పరిధిలో కాలనీలు, బస్తీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుస్తూ మద్దతు కోరుతున్నారు.ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధే తమ ఏకైక లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్‌లో చేపట్టిన రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు, పేదల సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలను గుర్తుచేశారు.గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామని, మరోసారి అవకాశం ఇస్తే డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని పటేల్ సంగీత భరోసా ఇచ్చారు. కులమత భేదాలు లేకుండా ప్రతి వర్గానికీ సమానంగా సేవలందించడమే బీఆర్ఎస్ ప్రత్యేకత అని తెలిపారు.
రెండోసారి బరిలో దిగిన పటేల్ సంగీతకు మహిళలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మద్దతుగా నిలుస్తున్నారు. ప్రచారంలో నినాదాలతో డివిజన్ మార్మోగుతుండగా, బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నట్లు పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## 30వ డివిజన్‌లో కాంగ్రెస్ బల ప్రదర్శన

**-లక్ష్మీదేవి గౌడ్ భారీ ర్యాలీతో ఓటర్ల మద్దతు వేట!**
**- ఇంటింటి ప్రచారంతో గెలుపే లక్ష్యమని స్పష్టం చేసిన అభ్యర్థి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు 30వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం పెంచింది. అభ్యర్థి లక్ష్మీదేవి గౌడ్ చివరి రోజున భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజల మధ్యకు వెళ్లి మద్దతు కోరారు. ఆమె భర్త గిరి గౌడ్ కూడా ప్రచారానికి నాయకత్వం వహించారు. డివిజన్ పరిధిలో ప్రధాన వీధులు, కాలనీలు, బస్తీల గుండా సాగిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు చెన్నకేశవులు, శంషోద్దీన్‌తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతి గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచారం చేపట్టారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని పార్టీ హామీలను వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి గిరి గౌడ్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ర్యాలీతో డివిజన్ అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు. ఎన్నికల వేళ 30వ డివిజన్‌లో పోటీ మరింత రసవత్తరంగా మారుతోంది.



## 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి జోరు

**- గౌసియా బేగం ప్రచారానికి ప్రజల భారీ స్పందన**
**- చివరి రోజున ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకున్న ఎం.డి. జమీల్**






**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి గౌసియా బేగం గెలుపు కోసం ప్రచారం ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె భర్త ఎం.డి. జమీల్ చివరి రోజున భారీ ర్యాలీతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను నేరుగా కలిశారు.డివిజన్‌లోని కాలనీలు, వీధుల గుండా సాగిన ర్యాలీకి ప్రజలు స్వాగతం పలకగా విశేష స్పందన కనిపించింది. ప్రతి ఇంటిని సందర్శిస్తూ గౌసియా బేగాన్ని ఆశీర్వదించాలని, బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటు వేయాలని ఎం.డి. జమీల్ విజ్ఞప్తి చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల సమస్యలను నేరుగా పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కట్టుబడి ఉంటారని, డివిజన్ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలే గౌసియా బేగం లక్ష్యమని తెలిపారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా సేవ చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు.ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతు చూస్తే విజయం ఖాయమనే ధీమాను వ్యక్తం చేస్తూ చివరి రోజు ప్రచారంతో డివిజన్‌లో మరింత ఉత్సాహ వాతావరణం నెలకొంది అని స్థానికులు పేర్కొన్నారు.

## ఓట్ల లెక్కింపుకు సన్నాహాలు పూర్తి

**- రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ**
**-సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి సమక్షంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తన ఛాంబర్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బందిని యాదృచ్ఛిక విధానంలో టీమ్‌లుగా కేటాయించారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, సిబ్బందికి స్పష్టమైన బాధ్యతల కేటాయింపుతో ఓట్ల లెక్కింపును సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ లెక్కింపు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.



# 41వ డివిజన్‌లో గులాబీ దూకుడు

**-లక్ష్మి నరేష్ ప్రచారానికి ప్రజల మద్దతు వెల్లువ**
**- కాంగ్రెస్ వైఫల్యాలపై ఘాటు విమర్శలు**
**- సమస్యల పరిష్కారమే లక్ష్యమని హామీ**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మి నరేష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చివరి రోజు కాలనీలు, బస్తీలు, ప్రధాన వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుని తమ పార్టీ విధానాలను వివరించారు.
ప్రజలతో నేరుగా మాట్లాడి తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను తెలుసుకుంటూ వెంటనే పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సమస్యలు వినడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నారు.
ఈ సందర్భంగా లక్ష్మి నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సేవలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతూ పెండింగ్ పనులు పూర్తి చేసి కొత్త అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాలతో మద్దతు తెలిపారు. లక్ష్మి నరేష్ ప్రచారానికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజా స్పందనతో 41వ డివిజన్‌లో పోటీ రసవత్తరంగా మారగా, గెలుపు గులాబీ వైపే మొగ్గు చూపుతోందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# 30వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి సుడిగాలి... తహేసిన్ సుల్తానా భారీ ర్యాలీతో శక్తి ప్రదర్శన

**- చివరి రోజున ఉత్కంఠభరిత ప్రచారం**
**-ప్రజాసేవే లక్ష్యమని హామీ**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేళ 30వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి తహేసిన్ సుల్తానా ప్రచారం చివరి రోజున ఊపందుకుంది. ఆమె భర్త షేక్ ఉమర్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి డివిజన్ అంతటా శక్తివంతమైన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రధాన రహదారులు, కాలనీలు, బస్తీల గుండా సాగిన ర్యాలీకి మహిళలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహేసిన్ సుల్తానా హామీ ఇచ్చారు. పార్టీల రాజకీయాలకు అతీతంగా కేవలం ప్రజాసేవే లక్ష్యంగా స్వతంత్రంగా బరిలోకి దిగినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని పేర్కొన్నారు.
ర్యాలీలో పాల్గొన్న షేక్ ఉమర్ మాట్లాడుతూ పార్టీల హామీలతో విసిగిపోయిన ప్రజలకు స్వతంత్ర అభ్యర్థే నిజమైన ప్రత్యామ్నాయమని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా కార్పొరేషన్‌లో వినిపించే నాయకత్వం అవసరమని, ఆ బాధ్యతను తహేసిన్ సుల్తానా సమర్థంగా నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చివరి రోజు నిర్వహించిన భారీ ర్యాలీతో 30వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి ప్రచారానికి కొత్త ఊపు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో డివిజన్‌లో ఎన్నికల పోరు మరింత రసవత్తరంగా మారింది.

# 24వ డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-రాధా గోవర్ధన్ గౌడ్‌కు అఖండ మద్దతు ఇవ్వాలి**
**- విహెచ్ హనుమంతరావు**
**- భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు**
**- ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 24వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుమ్మడాల రాధా గోవర్ధన్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు విహెచ్ హనుమంతరావు పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమై అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రం సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు, స్వతంత్ర అభ్యర్థుల మాయమాటలు నమ్మి అభివృద్ధిని దూరం చేసుకోవద్దని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యంగా 24వ డివిజన్‌లో హస్తం గుర్తుపై ఓటు వేసి రాధా గోవర్ధన్ గౌడ్‌కు అఖండ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా నాయకులు బేక్కరి మధుసూదన్ రెడ్డి, రామ్మోహన్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు.



## తెలుగు మధు శివస్వాములకు గంగపుత్ర సంఘం శుభాకాంక్షలు



**చిన్నంబావి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి):**
చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన తెలుగు మధు శివస్వాములు శ్రీశైల మహాక్షేత్ర దర్శనార్థం భక్తి నిష్ఠలతో పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామమంతా శివనామ స్మరణతో భక్తి వాతావరణం నెలకొంది. కొప్పునూర్ నుంచి శ్రీశైలానికి చేపట్టిన ఈ పవిత్ర పాదయాత్రలో శివయ్యే మార్గదర్శకుడిగా నిలిచి సురక్షితంగా గమ్యానికి చేర్చాలని భక్తులు ఆకాంక్షించారు. పగలు--రాత్రి తేడా లేకుండా కఠోర దీక్షతో సాగుతున్న ఈ యాత్రలో ప్రతి అడుగులో శివస్వాముల సంకల్పం ప్రతిబింబించింది. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు, కొల్లాపూర్ తాలూకా ఉపాధ్యక్షులు తెలుగు మధు శివస్వాములకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీశైల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో కూడా శివయ్య కృపతో సురక్షితంగా స్వగ్రామానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివస్వాములను ఘనంగా సాగనంపారు.

## ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌కు రెండు సాపలు అందజేత



**చిన్నంబావి, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని కోప్పునూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న రెండవ అంగన్‌వాడీ సెంటర్‌కు ఫస్ట్ వార్డు నెంబర్ తగరం శ్రీనివాసులు గౌస్, రెండు నాణ్యమైన సాపలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు గ్రామ అభివృద్ధికి పునాదులంటూ, చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిన్నచిన్న సహకారాలతో కూడా పెద్ద మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ ఖాజాబాను ప్రైమరీ స్కూల్ టీచర్ మధు మాట్లాడుతూ, ఈ సాపలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, కేంద్ర పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ఈ సహకారానికి వార్డు మెంబర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు

## 30వ డివిజన్‌లో బీఎస్పీ దూకుడు...

**చివరి రోజున భారీ ర్యాలీతో ప్రచారం**

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ) :**
మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ ప్రచారం ఉద్ధృతంగా కొనసాగుతోంది. బీఎస్పీ అభ్యర్థి ఖాజా బీ ఆమె కుమారుడు జబ్బార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుస్తున్నారు. ప్రజా సమస్యలను నేరుగా వింటూ బీఎస్పీ అధికారంలోకి వస్తే డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని వారు హామీ ఇచ్చారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి బీఎస్పీని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార చివరి రోజున భారీ ర్యాలీ నిర్వహించి శక్తివంతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఎస్పీకి మద్దతు ప్రకటించారు. డివిజన్‌లో బీఎస్పీకి అనుకూల వాతావరణం నెలకొందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజా సేవే లక్ష్యం... పాలమూరులో జనసేన జోరు






**– ముగింపు యాత్రతో శక్తి ప్రదర్శన**
**– విజయకేతనం ఎగరవేస్తామని బొర్రా వెంకట అప్పారావు ధీమా**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
ప్రజా సేవ, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా జనసేన పార్టీ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బలంగా అడుగులు వేస్తోందని జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి బొర్రా వెంకట అప్పారావు అన్నారు. సోమవారం రైల్వే స్టేషన్ చౌరస్తాలో నిర్వహించిన ప్రచార ముగింపు యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను నమ్మి జనసేన అభ్యర్థులు నిస్వార్థంగా ప్రజా సేవ కోసం బరిలోకి దిగారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ప్రచార వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి శక్తివంతమైన ప్రదర్శన ఇచ్చారు. ఈ ర్యాలీకి యువత, మహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీకి మద్దతు తెలిపారు. గోనెల మంజుల, లక్ష్మమ్మ, సత్యమ్మ, కనకదుర్గ, శ్రీదేవి, బాలరాజు, సుదర్శన్, రవీందర్, కిషోర్ లాల్, రామరాజు, ఆంజనేయులు, రాము, నరేష్, రమేష్, అనిల్, ఈశ్వరభాయ్, ప్రశాంత్, జ్యోతిర్మయి సహా మొత్తం 18 మంది అభ్యర్థులు విజయాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జనసేన అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించిన సినీ హీరో తనీష్, హైపర్ ఆది, నివిత తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో పవన్ కళ్యాణ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పాలమూరులో ఈసారి జనసేన విజయకేతనం ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎలక్షన్ ఇన్‌చార్జి ప్రేమకుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శంకర్, నడింపల్లి శ్రీను, యువజన విభాగం పీఆర్ రాఘవేందర్, విద్యార్థి విభాగం భరద్వాజ్, మహిళా విభాగం గుమ్మడి శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరులో ఆపిల్ గుర్తు దూకుడు

**-28వ డివిజన్‌లో సారియా తబస్సుమ్‌కు పెరుగుతున్న ప్రజాభిమానం**
**– భారీ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్న అభ్యర్థి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో) :**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి సారియా తబస్సుమ్‌కు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. ఆపిల్ గుర్తుతో బరిలో ఉన్న ఆమెకు రోజురోజుకూ మద్దతు పెరుగుతుండగా చివరి రోజు ప్రచారంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల దృష్టిని ఆకర్షించారు.
డివిజన్ పరిధిలో జరిగిన ర్యాలీలో మహిళలు, యువత, స్థానికులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు. అహ్మద్ అలీ సన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టుతూ ప్రతి ఓటరును కలుసుకుని ఆపిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారం సందర్భంగా తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి వంటి స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని సారియా తబస్సుమ్ స్పష్టం చేశారు.



నిజాయితీతో కూడిన సేవలే తన ధ్యేయమని, ప్రజల ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తామనే ధీమాను వ్యక్తం చేశారు. చివరి రోజు ప్రచారంతో 28వ డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొనగా ఆపిల్ గుర్తుకు అనుకూల గాలి బలంగా వీచుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## 11వ డివిజన్‌లో హస్తం జోరు...

**-మారేపల్లి సురేందర్ రెడ్డికి కుటుంబ సభ్యుల ఇంటింటి ప్రచారం**
**-"అభివృద్ధే లక్ష్యం - సేవే ధ్యేయం" నినాదంతో ప్రజల మన్ననలు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 11వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాలనీలు, బస్తీల్లో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు.ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్నామని పేర్కొంటూ డివిజన్ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించడమే తమ ధ్యేయమని చెప్పారు."అభివృద్ధే లక్ష్యం... సేవే ధ్యేయం" అనే నినాదంతో హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం సాగింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సురేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు. 11 వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం నెలకొంటుందని, ఈసారి భారీ మెజార్టీతో విజయం సాధిస్తామని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



## అభాగ్యులకు అండగా నిలిచిన గ్రామ యువత

**-80000 వేల రూపాయలు సహాయం అందించిన గ్రామ సహాయ సేవ గ్రూప్**





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 09:**
కోదండాపూర్ గ్రామంలో తేదీ 06 02-2026 నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో కరెంట్ షాక్కి జంగం పరుషరామ్ మరియు దిన్నే రాముడు వారి ఇద్దరి గుడిసెలు కరెంట్ షాక్ కి కాలి పోవడం జరిగింది. ఈ విషయం తెలుసున్న కోదండాపూర్ గ్రామ సహాయ సేవ గ్రూప్ వాళ్ళు బాధితులకు సోమవారం రోజున దీన్నే రాముడి కుటుబానికి 25000/ రూపాయలు జంగం పరుషరామ్ కుటుంబానికి 55000/ రూపాయలు ఇద్దరికీ కలిసి 80000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. మరియు వంట సామగ్రి అయిన గ్యాస్ స్టవ్ మరియు సిలిండర్ వారి పిల్లకు తల్లి దండ్రులకు నూతన దుస్తువులను కోదండాపూర్ గ్రామ సహాయ సేవ గ్రూప్ వాళ్ళు అందరూ కలిసి బాధితునికి అండగా మేము ఉన్నాము అని ధైర్యం చెప్పి వారికి సహాయం చేయడం జరిగింది.

## ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే,

**ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు,**
**ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి,**
**జిల్లా ఎన్నికల అధికారి,ఁ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

**నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 9**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈనెల 11న ఎన్నికలు జరగనున్న నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు ఈ సెలవు వర్తిస్తుందని పేర్కొన్నారు.

అదేవిధంగా, సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

పోలింగ్ నిర్వహణకు వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు సెలవు ప్రకటించగా, ఓట్ల లెక్కింపుకు వినియోగించే విద్యా సంస్థలకు ఫిబ్రవరి 12 (గురువారం) మరియు 13 (శుక్రవారం) లోకల్ హాలిడే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు.